18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 20 జనవరి 2025 పేజీలు 8

## వికసిత్ పంచాయత్ లక్ష్యం

- గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రణాళిక
- ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు,కలెక్టర్ లక్ష్మీశ తో ప్రత్యేక సమావేశం
- పైలట్ ప్రాజెక్ట్ కి రూరల్ నియోజకవర్గాల్లో నాలుగు క్లస్టర్లు ఏర్పాటు
- ఫిబ్రవరి 3వ తేదీ ఎన్.ఐ.ఆర్.డి శిక్షణ

2






### ఎగ్జిబిషన్ పేరుతో..

# దోపిడీ

- ఎంట్రన్స్ 120 రూపాయలా ?
- సామాన్యులకు దూరంగా బడాబాబులకు దగ్గరగా కాశ్మీర్ జలకన్య ఎక్స్‌పో
- ఏది ఎక్కాలన్నా.. కొనాలన్నా ఒక్కొక్కరికి 100 పైనే..
- ఫ్యామిలీతో వెళితే జేబుకు చిల్లే
- ఎగ్జిబిషన్‌లో రేట్లపై నియంత్రణేది?



వివరాలు 2లో

## విజయవంతంగా ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకలు






(గన్నవరం, జనవరి 19, మేజర్ న్యూస్)

వివరాలు 6,7లో

# ఎగ్జిబిషన్ పేరుతో దోపిడీ

**ఎంట్రన్సే 120 రూపాయలా ?**

**సామాన్యులకు దూరంగా బడాబాబులకు దగ్గరగా కాశ్మీర్ జలకన్య ఎక్స్పో**

**ఏది ఎక్కాలన్నా కొనాలన్నా ఒక్కొక్కరికి 100 పైనే**

**ఫ్యామిలీతో వెళితే జేబుకు చిల్లే**

**ఎగ్జిబిషన్‌లో రేట్లపై నియంత్రణేది?**






**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** బెజవాడలో కాస్ట్లీ ఎగ్జిబిషన్.. ఎంట్రన్సే 120 రూపాయలు.. ఫ్యామిలీ మొత్తానికి అనుకుంటున్నారా కాదు ఒక్కొక్కరికి. అదేంటి అంతటి రిచ్ ఏముందనేగా ఎగ్జిబిషన్‌లో సాధారణంగా ఏమైతే ఉంటాయో అవే ఉన్నాయి. కాని కాశ్మీర్ జలకన్యల పేరు పెట్టడమో ఏమో ఏకంగా 60 రూపాయల నుంచి 120 రూపాయల ప్రవేశ టిక్కెట్ ధరే పెంచేశారు. ఇంకేముంది ఎంటర్‌టైన్‌మెంట్ కోసం వెళ్లిన వారంతా జేబులో డబ్బులన్నీ ఆవచేసుకొని నిరుత్సాహంగా బయటకొస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంతకీ కార్పొరేషన్ ల్యాండ్ లో ఎంటర్‌టైన్‌మెంట్ పేరుతో ప్రజలకు మస్కా కొడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెజవాడ వాసులు ఎప్పుడు కొత్త ఎంటర్‌టైన్‌మెంట్ నే కోరుకుంటుంటారు. ఆ ఎంటర్‌టైన్‌మెంట్ ఎగ్జిబిషన్ లో దొరికితే ఇంకేముంది పిల్లా జల్లా తో ఫ్యామిలీగా కలిసి వెళతారు. సాధారణంగా సినిమాకు వెళ్లినా ఐదుగురు ఫ్యామిలీకి 1000 పైనే అవుతుంది. కాని ఎగ్జిబిషన్‌కి వెళితే మాత్రం 4 నుంచి 5 వేలు అవుతున్నాయంటున్నారు ఎంటర్‌టైన్‌మెంట్ వాసులు. ఎందుకంటే లోపల ఉన్న జల కన్యను చూడాలంటేనే ఫ్యామిలీలోని ఐదుగురికి 600 అవుతుంది మరి. ఇక లోపల ఉన్న ఎమ్యూస్‌మెంట్ రైడ్స్, జైంట్ విల్, కొలంబస్, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల గేమ్స్ లో ఆడుకోవడంతో పాటు ఏమైనా తినాలన్న జేబుకు చిల్లు పడడం మాత్రం ఖాయమనేది ఎగ్జిబిషన్ తిలకించిన వాళ్ల మాట.

**ఎగ్జిబిషన్ లో ధరలకు అదుపులేదా?**

లేబర్ కాలనీలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ కి ప్రవేశ ధర 120 రూపాయలు పెట్టడంతో ఎంటర్‌టైన్‌మెంట్ వాసులు పెదవి విరుస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ధర పెట్టినప్పటికీ ఏ ఒక్క అధికారి ఈ ఎగ్జిబిషన్ వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు లేబర్ కాలనీ గ్రౌండ్స్ క్రికెట్ మైదానానికి కేటాయించింది. కాని క్రికెట్ మైదానాన్ని పక్కన పెట్టి మరీ ఇతర వాటికి కేటాయిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా రోజుకు ఎగ్జిబిషన్ కు 13 వేలకు అద్దెకు ఇస్తున్నారు. కాని ఎగ్జిబిషన్ వీక్షించేందుకు సాధారణ రోజుల్లో రోజుకు 2 నుంచి 3 వేలు, పండుగ, సెలవు దినాల్లో పది వేలమందికి పైగా వీక్షకులు వస్తున్నారనేది నిర్వాహకులే బాహాటంగా ప్రకటిస్తున్నారు. మరి కార్పొరేషన్‌కు ఎంత నష్టం వాటిల్లుంతుందో అర్థం చేసుకోవచ్చు. మరీ ముఖ్యంగా ఎంటర్ టైన్ మెంట్ టాక్స్ కడుతున్నారా లేదా అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే సినిమా టిక్కెట్లపైనా ఇతరత్రా ఎంటర్‌టైన్‌మెంట్ పైన ట్యాక్స్ వసూలు చేస్తారు. కాని ఇక్కడ ఏ టిక్కెట్ పైన ట్యాక్స్ కనబడకపోవడం కొసమెరుపు. అయితే టిక్కెట్ పై 120 రూపాయలు వసూలు చేస్తున్న క్రమంలో ఎంత వరకు ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ కడుతున్నారు అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ప్రతిఒక్కరూ ఆటవిడుపుగా సరదాగా ఫ్యామిలీతో గడిపే సందర్భంలో సామాన్యులు తిలకించే విధంగా ధరలు ఉండాలని ఆ విధంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులకు అధికారులు ఆదేశాలివ్వాలని కోరుతున్నారు బెజవాడ వాసులు. చూడాలి అధికారులు ఇప్పటికైనా ఎగ్జిబిషన్ నిర్వాహకులకు ఎటువంటి ఆదేశాలు జారీ చేస్తారో లేదోనని.. ఎగ్జిబిషన్ ప్రదేశంలో కార్పొరేషన్ ఎంతమేర ఆదాయం కోల్పోతుంది. **ఇంతకీ ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ కడుతున్నారా లేదా అనేది రేపటి సంచికలో...**

# వికసిత్ పంచాయత్ లక్ష్యం



**గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రణాళిక**

**ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు,కలెక్టర్ లక్ష్మీశ తో ప్రత్యేక సమావేశం**

**పైలట్ ప్రాజెక్ట్ కి రూరల్ నియోజకవర్గాల్లో నాలుగు క్లస్టర్లు ఏర్పాటు**

**ఫిబ్రవరి 3వ తేదీ ఎన్.ఐ.ఆర్.డి శిక్షణ కార్యక్రమం**



విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :విజయవాడ పార్లమెంట్ పరిధిలోని 295 గ్రామాలను అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండే విధంగా ఎంపి కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం గురునానక్ కాలనీ ఓ ప్రైవేట్ హోటల్ ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలను వికసిత్ పంచాయత్ దిశగా అభివృద్ధి చేయటానికి అమలు చేయాల్సిన ప్రణాళికను ఎంపి కేశినేని శివనాథ్ ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశ కు వివరించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వున్న 295 గ్రామాలను రెండున్న సంవత్సరాల్లోపు సమగ్ర అభివృద్ధి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీశ గ్రామాభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలకు తన సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ముందుగా పైలట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి ఆరు గ్రామాలు ఎంపిక చేసి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి..నాలుగునియోజకవర్గాలకు కలిపి 32 మందికి హైదరాబాద్ లోని ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందిస్తామన్నారు పదిహేను రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 3 వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఎన్.ఐ.ఆర్.డి మద్దతుగా నిలబడుతుందన్నారు. వికసిత్ పంచాయత్ లక్ష్యంలో భాగంగా గ్రామాలను ఎనర్జీ సఫిషియేంట్ విలేజ్, హెల్తీ విలేజ్, చైల్డ్ వెల్ఫేర్ విలేజ్, వుమన్ ఎన్ పవర్మెంట్ విలేజ్, వుమెన్ ఫ్రెండ్లీ విలేజ్, పావర్టీ ఫ్రీ విలేజ్(పేదరికం లేని గ్రామం) గా ఏ విధంగా తీర్చిదిద్దుకోవచ్చు అనే అంశం పై అవగాహన కల్పించటంతో పాటు స్వయం ఉపాధి రంగానికి సంబంధించి కూడా శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందుకున్న వారు వారి గ్రామాల్లో తయారు చేసే ప్రొడక్ట్స్ కి సంబంధించి ఎంపి కేశినేని శివనాథ్ పేరున్న పెద్ద సంస్థలతో మాట్లాడి మార్కెటింగ్, బ్రాండింగ్ విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, ఎన్.ఐ.ఆర్.డి అధికారులు దీలిప్ కుమార్ పాల్, మురళీకృష్ణ, ఓ.ఎస్.డి. వెంకటరత్నం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



**నూతన జంటను ఆశీర్వదించిన విక్కుర్తి**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు స్థానిక ఆరో వార్డుకు చెందిన నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. భాషిద్ బాబా కుమార్తె నజ్మా వివాహం ఆదివారం జరుగగా వివాహానికి హాజరైన విక్కుర్తి నజ్మ సత్తార్ దంపతులను ఆశీర్వదించి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ ఖలీల్, అబ్దుల్ అజీజ్, షేక్ నజీర్, భాష, అబ్దుల్ రెహమాన్, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**స్వచ్ఛ చల్లపల్లికి లోకానాయక్ ఫౌండేషన్ పురస్కారం**



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** దశాబ్ధకాలంగా చల్లపల్లిలో జరుగుతున్న స్వచ్ఛ చల్లపల్లి సేవాఉద్యమానికి లోక్నాయక్ ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారం లభించింది. విశాఖపట్నంలో లోక్నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పుణ్యతిథి, ఏఎన్ఆర్ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా వివిధ రంగాల్లో ప్రముకులకు పురస్కారాలను అందించి సత్కరించారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంతో దేశానికే స్ఫూర్తిగా నిలిచిన వైద్య దంపతులు డాక్టర్ డిఆర్కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలను ఫౌండేషన్ పురస్కారానికి ఎంపికచేశారు. అనివార్య కారణాలవలన వారు వెళ్లలేకపోవటంతో స్వచ్ఛ చల్లపల్లి ప్రతినిధిగా విశ్రాంత ఉపాధ్యాయులు, స్వచ్ఛ కార్యకర్త ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి పురస్కారాన్ని స్వీకరించారు. త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, ప్రముఖ సినీనటులు బ్రహ్మానందం, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఫౌండేషన్ నిర్వాహకులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పురస్కారం, లక్ష రూపాయల నగదు అందించి శాస్త్రిని సత్కరించారు.

# తెలుగుదేశం ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు గుర్తింపు





**నందిగామ, జనవరి 19, మేజర్ న్యూస్:** పట్టణంలోని పవన శ్రీ పాలి క్లినిక్‌లో స్థానిక నాయి బ్రాహ్మణుల నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివరావు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలు నాయి బ్రాహ్మణుల ఆహ్వానం మేరకు రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివరావు, నందిగం పట్టణంలోని స్థానిక రైతు పేటలో పవన్ శ్రీ పాలి క్లినిక్‌లో నాయి బ్రాహ్మణులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వం ప్రభుత్వం ప్రజలకు అండగా అన్ని విధాలా ఉంటుందని, మరి ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అనునిత్యం అండదండ్రులు అందిస్తా ఉంటది అని వారికి ఏ సమస్య వచ్చిన తక్షణం స్పందించే విధంగా మంత్రివర్యులు నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి అనేక సంస్థలతో చర్చలు జరుపుతున్నారు ఆయా సంస్థలతో జరిపిన చర్చలన్నీ సఫలమై ఉన్నాయి త్వరలో 20 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి కల్పించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సదాశివరావు తెలియజేశారు. ప్రతి దేవాలయాల్లో నాయి బ్రాహ్మణులకు పాలకమండలిలో అవకాశాన్ని కల్పించే విధంగా ప్రభుత్వం ఉంటుందని తెలియజేశారు. దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 15వేల నుండి 25 వేలకు జీతాలు పెంచినారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనె నాయి బ్రాహ్మణులకు సరైన గుర్తింపు గౌరవం లభిస్తుందని తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివరావు, డైరెక్టర్ సురవరపు నాగరాజు డైరెక్టర్ మానుకొండ రమేష్ నాయి బ్రాహ్మణ వైద్య విభాగం అధ్యక్షుడు దాసు వెంకట నాగేశ్వరరావు అన్నవరపు గణపతి రావు బట్లూరి రమేష్ మునుకొండ శివ దాసు జయరాం తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం



**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 20వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపం లోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు మాత్రం ఉదయం 9:30కల్లా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ముత్యాలమ్మ తల్లిని దర్శించడం పూర్వజన్మ సుకృతం

**ప్రావిడెంట్ ఫండ్ అధికారి వేంకటేశ్వర రావు, కృష్ణ శ్రీ దంపతులు**





**అమరావతి మేజర్ న్యూస్ :** ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని ప్రావిడెంట్ ఫండ్ అధికారి గుడ్లూరు వేంకటేశ్వర రావు, కృష్ణ శ్రీ దంపతులు శనివారం దర్శించారు. వారు అమ్మవారికి చీరె సారె సమర్పించారు. ఆలయ నిర్వాహకులు వారికి ఆహ్వానం పలికారు. అమ్మవారి ఆలయ విశిష్టతను ఆలయ నిర్వాహకులు వారికి వివరించారు. ముత్యాలమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే ముత్యాలమ్మ గా అమ్మవారిని పిలుస్తారు. అమ్మవారిని దర్శించిన వారికి నెలరోజులు వ్యవధిలో కళ్యాణాలు జరుగుతాయని భక్తుల విశ్వాసం. అమ్మవారి మహిమల గురించి తెలుసుకున్న వారు ఈ రోజు దుమ్ముగూడెం వచ్చారు. అమ్మవారికి తమ చేతులతో ఘనంగా పూజలు నిర్వహించామని కృష్ణ శ్రీ దంపతులు చెప్పారు. కేవలం భద్రాచలం వచ్చి వెళ్ళేవారము కానీ దుమ్ముగూడెం ముత్యాలమ్మ తల్లిని దర్శించలేదని నేడు అమ్మవారిని దర్శించడం తమ పూర్వ జన్మ సుకృతం అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

## సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వేకనూరు లో కొలువై ఉన్న ఉషా పద్మనీ సమేత సూర్య నారాయణ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దివి నరసింహమూర్తి వేకువజామున కృష్ణా నది జలాలతో స్వామివారిని అభిషేకించి, విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు ఇందిరా దంపతులు, సిద్ధాంతి పాకలపాటి రామచంద్రరావు లు పర్యవేక్షించారు.

## దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆదివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆలయమునకు విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులుచే వీరికి వేదాశీర్వచనం కల్పించి, ఆలయ ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత సంతాన ఉత్పత్తి శిబిరం




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉచిత సంతాన ఉత్పత్తి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లయన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు,దివిసీమ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్.వి.ఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో ఉచిత సంతాన ఉత్పత్తి శిబిరం నిర్వహించారు. నోవా ఐ.వి.ఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్ నుంచి డాక్టర్ వై.స్వప్న విచ్చేసి 18 జంటలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి సలహాలు సూచనలు అందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు - దివిసీమ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, ఎస్.వి.ఎల్ విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, కోట రాంబాబు, కాగిత రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విక్కుర్తి ఆర్థిక సాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో తీవ్ర ఆర్థిక ఇబ్బంది పడతున్న నాగమణికి ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త విక్కుర్తి శ్రీనివాస్ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. మోపిదేవి ప్రశాంత్ నగర్ కి నాగమణి షుగర్ వ్యాధితో తన రెండు కాళ్లు చచ్చు బడి అనేక హాస్పిటల్లో తిరిగినప్పటికిని ప్రయోజనం లేకపోవడంతో రెండు కాళ్లు తొలగించవలసిన పరిస్థితి ఏర్పడినది. ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించడానికి వారి చేతిలో కనీసం ప్రయాణ ఖర్చులకు కూడా డబ్బులు లేకపోవడంతో విషయం తెలుసుకున్న శ్రీనివాస్ వెంటనే స్పందించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి రుయా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అమిత్ షా సభకు తరలి వెళ్లిన బీజేపీ నాయకులు



**గుడివాడ, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గంలోని కొండపావులూరులో జరిగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు గుడివాడ నుంచి రెండు బస్సుల్లో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆదివారం తరలి వెళ్లారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ రాజబాబు జెండా ఊపి ఈ బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగదాల సతీష్, నాయకులు సూరే గాంధీ, ఎర్రపోతు అర్జున్, ప్రసాద్, రామకృష్ణ, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణకు నాన్ బైలబుల్ వారెంట్







**జగ్గయ్యపేట జనవరి 19 మేజర్ న్యూస్ :** ఆంధ్రజ్యోతి తెలుగు దినపత్రిక ఎండి రాధాకృష్ణ తో పాటు మరో ఐదుగురిపై ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట న్యాయస్థానం నాన్ బైలబుల్ వారెంట్ జారీ చేశారు అని న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు తెలిపారు. 2017 వ సంవత్సరంలో నమస్తే తెలుగు దినపత్రిక సంపాదకులు ముత్యాల సైదేశ్వర రావు పై అసత్య వార్తలను ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించడం పై పరువు నష్టం దావాను సీనియర్ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు ద్వారా జగ్గయ్యపేట కోర్టులో ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ, ఎడిటర్ శ్రీనివాస్, సబ్ ఎడిటర్ మాధవి, జగ్గయ్యపేట పాత్రికేయులు కాకరపర్తి వెంకట రమేష్, బుద్ధి నాగేశ్వరరావు, నారాయణ కృష్ణారావులపై వేయడం జరిగింది. ఈ కేసులో వారు వాయిదాలకు హాజరుకానందున న్యాయస్థానం ప్రత్యేకంగా లాయర్ కమిషనర్‌గా న్యాయవాది దాసరి వెంకట కృష్ణను నియమించడం జరిగిందని వారు తెలిపారు.

# జన్మించిన గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి ఎస్.ఎస్.ఆర్. తోడ్పాటు



శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారు



శ్రీ వేణు గోపాలస్వామి వారి దేవాలయం



శ్రీ రామ లింగేశ్వర స్వామి వారు



శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి

**అమరావతి మేజర్ న్యూస్ :** తాను జన్మించిన చినక్రాక గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆధ్యాత్మిక సేవకులు, సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు తెలిపారు. పురాతన కాలం నుండి శ్రీ పర్వత వర్ధని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంతో అన్ని దేవతా విగ్రహాలు ఉన్నాయి.శ్రీ రామ లింగేశ్వర స్వామి పాలరాతి శివలింగం, పర్వత వర్ధనీ దేవి, భద్రకాళీ సమేత శ్రీ వీర భద్ర స్వామి, శ్రీ దక్షిణామూర్తి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, దత్తాత్రేయ స్వామి తదితర విగ్రహాలు వున్నాయని, దాదాపు 4 వేల జనాభా ఉన్న ఈ గ్రామంలో ఇందరు దేవతలు కొలువై వుండటం ఈ గ్రామస్తుల అదృష్టమని ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. దేవస్థానం వ్యవస్థాపకులు చిల్లర వంశస్తులు వారి బంధువులు, కార్యనిర్వాహకులు గొర్రెపాటి యలమందా రెడ్డి, దేవస్థానం కమిటీ సభ్యులు గుండు ప్రభాకర రావు, గొర్రెపాటి ప్రభాకర రెడ్డి, వైద్యుల వేంకటేశ్వర రెడ్డి, బత్తుల మనోహర్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట నాగ కామేశ్వర రెడ్డి తదితరులు దేవాలయం అభివృద్ధికి చేస్తున్న కృషిని ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు ప్రశంసించారు. తాను జన్మించిన గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి ఎస్.ఎస్. ఆర్.ఎంతో కృషిచేస్తున్నారు. ఇక్కడ నూతన ధ్వజస్తంభం ఏర్పాటుకు తన వంతు విరాళం రూ.50,000లు అందచేశారు. అలాగే 25 సిమెంటు బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. తన తండ్రి దివంగత శ్రీధరమల్లె వెంకట సుబ్బారావు ఈ గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాష్టర్ కావడం వల్ల తన వంతు ఇక్కడ దేవాలయాలు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నారు.

చినక్రాక గ్రామంలో వున్న శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం చోళరాజుల కాలం నాటిది. అలాగే శ్రీ గంగా పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని "చిల్లర వంశీకులు" వ్యవస్థాపకులు. వారు ఇటీవల నూతనంగా కొన్ని విగ్రహాలు పునః ప్రతిష్ట చేశారు. పెద్ద ఎత్తున జరిగిన కార్యక్రమాలకు ఎస్.ఎస్.ఆర్. హాజరైనారు.



శ్రీ పర్వత వర్ధనీ దేవి



ఈ గ్రామంలో జన్మించిన ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు,
కుడి నుంచి రెండవ వారు ఆయన సోదరి అంజనీ దేవి



ఠీవీగా వున్న నూతన ద్వజస్తంభం

## ఏఏఎంటికే దర్బార్‌లో 23న రజ్జబ్ వేడుకలు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు ఏఏ ఎం టి కే దర్బార్లో ఈనెల 23న ఉదయం 6:00 నుండి సాయంత్రం 6 గం టల వరకు రజ్జబ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతిసజ్జాదానషీన్ మహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరి బాబా పేర్కొన్నారు. ఆదివారం దర్బార్ లో విలేకరులతో మాట్లాడుతూ బాబా వారి పూర్వీకులు దాదాపు ఒకటిన్నరశతాబ్దం కిందట ప్రారంభించిన ఈ దివ్య సమారాధన వేడుకలు ఎప్పటిలాగే అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుతున్నామన్నారు. మహాత్ములు సయ్యద్దిన హజరత్ ఇమామే జాఫర్ సాదిక్ వారి ఈ రజబ్ వేడుకలు ప్రతి సంవత్సరం జరిగే ఈ దివ్య సమారాధన ఈ దర్బార్లో జరిగినంత ఘనంగా ఎక్కడ జరగవనేది జగమెరిగిన వాస్తవం అన్నారు. మూడు రోజులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, బాబా వారి భక్తులు శ్రమించి ప్రసాదాలను తయారు చేస్తారన్నారు. రెండు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు పాయసం, కజ్జికాయల ప్రసాదంతో పాటు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సూఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారు అనుసరించిన సాంప్రదాయం ప్రకారం ఫాతిహా సందల్ సమర్పించి పవిత్ర పతాకం ఆవిష్కరిస్తామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## గుడివాడ నూతన డీఎస్పీగా వి. ధీరజ్ వినీల్ నియామకం



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా వి. ధీరజ్ వినీల్ నియమితులయ్యారు. ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న ధీరజ్ వినీల్‌ను గుడివాడ డిఎస్పీగా నియమించినట్లు శనివారం అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. పూర్తి కాలం డిఎస్పీగా విధులు నిర్వహించిన పి. శ్రీకాంత్ గత సెప్టెంబర్ నెలలో బదిలీ కాగా అప్పటి నుంచి ఈ పోస్టు భర్తీ కాలేదు. దీంతో మచిలీపట్నం డీఎస్పీ అబ్దుల్ సుభాన్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు.

## సిదార్థ్ ఆసుపత్రులు, వెల్కిన్స్ భాగస్వామ్యంతో నూతన క్యాథ్ ల్యాబ్ ప్రారంభం

### అత్యున్నత వైద్య సేవలు అందించే కృషిలో ఒక కీలక ముందడుగు



ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు
కి,వివరిస్తున్న డాక్టర్ల బృందం

అమరావతి మేజర్ న్యూస్ : సిదార్థ్ ఆసుపత్రులు, వెల్కిన్స్ సంస్థల భాగస్వామ్యంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన క్యాథ్ ల్యాబ్‌ను ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నగరంలోని మియాపూర్ మదీనాగూడా లో ప్రారంభించారు. ఈ సదుపాయం ద్వారా కార్డియాక్, న్యూరోవాస్కులర్ ప్రొసీజర్‌లను అత్యున్నత నిపుణుల పర్యవేక్షణలో అత్యాధునిక యంత్రాలతో చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సిదార్థ్ ఆసుపత్రుల డైరెక్టర్, ప్రముఖ న్యూరోఫిజిషియన్ డాక్టర్ టి. సిదార్థ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆసుపత్రి సీఈఓ డాక్టర్ లంకలపల్లి వెంకటేశ్ నాయుడు, వెల్కిన్స్ సంస్థ ప్రొమోటర్ పేరుమాల్ కన్నన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ నాగూర్ (ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్), డాక్టర్ వేణు (మెడికల్ కార్డియాలజిస్ట్) వంటి ప్రముఖ వైద్య నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు ఇచ్చారు. వారి కలయికతో ఈ కొత్త క్యాథ్ ల్యాబ్ మరింత అభివృద్ధి చెందుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ క్యాథ్ ల్యాబ్‌లో హార్ట్ స్టెంటింగ్, బ్యాలూన్ ఆంజియోప్లాస్టీ, ఎలక్ట్రోఫిజియాలజీ పరీక్షలు, సైతం న్యూరోవాస్కులర్ యాంటిగ్రామ్, థెరప్యూటిక్ ప్రొసీజర్‌లు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అత్యాధునిక యంత్రాలు,నిపుణుల మద్దతు ద్వారా అత్యంత క్లిష్టమైన కేసుల్ని సైతం విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామంటూ సీఈఓ డాక్టర్ వెంకటేశ్ నాయుడు చెప్పారు. సమావేశంలో డాక్టర్ సిదార్థ్ రెడ్డి మాట్లాడుతూ,ఈ క్యాథ్ ల్యాబ్ ప్రారంభం ద్వారా మేము కార్డియాక్, న్యూరోలాజికల్ ఎమర్జెన్సీలను వేగవంతంగా, ఖచ్చితంగా, సురక్షితంగా నిర్వహించగల సామర్థ్యాన్ని పెంచుకున్నాం. ఇది సమీప ప్రాంతాల ప్రజలకు అత్యున్నత వైద్య సేవలను అందించే కృషిలో ఒక కీలక ముందడుగు"అని అన్నారు. అలాగే, వెల్కిన్స్ ప్రొమోటర్ పేరుమాల్ కన్నన్ మాట్లాడుతూ, "అత్యాధునిక సాంకేతికత, వైద్య నిపుణుల మద్దతుతో ఈ క్యాథ్ ల్యాబ్ రోగులకు విశ్వసనీయమైన సేవలను అందించడంలో ముందంజ వేస్తుంది. ఈ ప్రాజెక్ట్‌ను భాగస్వామ్యం చేయడం మా సంస్థకు గౌరవంగా ఉందని పెరుమాళ్ కన్నన్ తెలిపారు. ఈ క్యాథ్ ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా పలువురు వైద్య నిపుణులు, సమాజ ప్రముఖులు పాల్గొన్నారు. ఇది కేవలం నగరానికి మాత్రమే కాకుండా పక్క నగరాలకు కూడా అత్యున్నత వైద్య సేవలను అందించడానికి అవసరమైన ఒక కేంద్రంగా నిలుస్తుందని నిపుణులు పేర్కొన్నారు. కార్డియాక్ మరియూ న్యూరోవాస్కులర్ ప్రొసీజర్లను గురించి డాక్టర్ల బృందం ఆధ్యాత్మిక, సామాజిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులుకి వివరించారు. సిదార్థ్ ఆసుపత్రులు నూతనంగా అందుబాటులోకి తెచ్చిన ఈ అత్యాధునిక క్యాథ్ ల్యాబ్, రోగుల ప్రాణాలను రక్షించడంలో సాంకేతికంగా కొత్త ప్రాచుర్యం పొందుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# హెల్మెట్ ధరించండి - ప్రమాదాలు నివారించండి





**పామర్రు జనవరి 19 మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను నివారించాలని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మహోత్సవాలలో భాగంగా ఉయ్యూరులోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం వద్ద నూతనంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వాహనదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత సూచనలను గమనించి వాహనం నడపడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా తమ జీవన ప్రమాణాన్ని పెంచుకోవడమే కాక కుటుంబ సభ్యులకు ఎటువంటి ఇబ్బందిని కలిగించకుండా ఉండగలుగుతారన్నారు. వాహనం నడిపేటప్పుడు మీరు చేసే చిన్న చిన్న పొరపాట్లు కుటుంబానికి గ్రహ పాటుగా మారుతాయని కావున రహదారి భద్రత ప్రమాణాలను తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. మనిషి జీవితంలో పొరపాట్లు సహజమని, అయితే వాహనాలు నడిపేటప్పుడు మాత్రం ఎటువంటి పొరపాట్లు చేయరాదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగస్వామ్యం వహించినట్లుగా ఉంటుందన్నారు.

అధికారుల సూచనలు పాటించడం ద్వారా సరైన మార్గంలో వాహనాలను నిబంధనలకు అనుగుణంగా నడపడంలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి టీవీఎస్ సుబ్బారావు, సహాయ రవాణా శాఖ అధికారి ఆయేషా బేగం, కార్యాలయ సిబ్బంది, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## 150 మందికి కంటి వైద్య పరీక్షలు



**ఎ.కొండూరు, మేజర్ న్యూస్:** ఎ.కొండూరు మండలం చీమలపాడు మెయిన్ సెంటర్‌లోని ఐవి. సుధాకర్ కాంప్లెక్స్‌లో ముస్లింల మత గురువు ఎండి. మక్కి అష్రఫ్ ఖాదరీకి చెందిన అంత్రాలు, ఆయుర్వేద రెండవ షాపులో ఆదివారం 150 మందికి, విజయవాడ మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ అహ్మద్ పాషా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన కళ్ళజోళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరతన్న దాత, నఖీబుల్ ఔలియా, సూఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ ఔలియా వారి (అల్లుడు) ఎండి. పర్వేజ్ అహ్మద్, కౌన్సిలర్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ సత్య, పఠాన్ అస్లాం ఖాన్, ఎండి. గౌస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు పామర్రులో గ్రీవెన్స్ సెల్ - పాల్గొననున్న కలెక్టర్

**పామర్రు జనవరి 19 మేజర్ న్యూస్ :** పామర్రులోని తహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 20వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేస్తారని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని దీర్ఘకాలంగా ఉన్న తమ సమస్యలను ఈ గ్రీవెన్స్ సెల్ ద్వారా పరిష్కరించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

### నేడు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటన

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈనెల 20వ తేదీ సోమవారం పామర్రు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తారని ఎమ్మెల్యే కుమార్ రాజా తెలిపారు. సోమవారం ఉదయం ఆయన పమిడిముక్కలలో గల పామాయిల్ నర్సరీని సందర్శిస్తారని, అనంతరం మొవ్వ మండలం కొండవరం గ్రామంలో సాగు చేస్తున్న పామాయిల్ తోటను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ఉదయం 11 గంటలకు పామర్రులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కుమార్ రాజా తెలిపారు.

## సిఎస్ఐ చర్చి శంకుస్థాపనలో ప్రభుత్వ విప్ సౌమ్య





**చందర్లపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని తోట రావులపాడు గ్రామంలో ఆదివారం దైవసేవకులు,సంఘస్తులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, కూటమి నేతలతో కలసి సిఎస్ఐ చర్చి శంకుస్థాపన (భూమి పూజ) కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, దైవజనులు, పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బాలల వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు

## మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు విజయ రాధిక



**ఘంటసాల, మేజర్ న్యూస్:** నిత్యజీవితంలో యోగా చేయటం వల్ల శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చల్లపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు, పూర్వపు యోగ సాధకురాలు కోట విజయ రాధిక అన్నారు. ఘంటసాల మండలం లంకపల్లిలోని సత్య సాయి ధ్యానమండలిలో శ్రీ యోగ శ్రీనివాస గురూజీ ఆధ్వర్యంలో 12న ప్రారంభమైన బాలల వ్యక్తిత్వ వికాస9 శిక్షణా తరగతులు ఆదివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎంపీపీ విజయ రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ యాంత్రికంగా పనిచేయాల్సి వస్తుందని ఈ ఒత్తిడి నుంచి బయటపడటానికి ప్రతి ఒక్కరికి యోగా ఎంత అవసరన్నారు. మానసిక ఒత్తిడి కారణంగా మనిషి అనారోగ్యం పాలవుతున్నాడని యోగ, ధ్యానం ద్వారా ఒత్తిడిని జయంచి మానసిక, శారీరక ప్రశాంతత పొందవచ్చునని పేర్కొన్నారు. శిక్షణా తరగతుల్లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు ఎంపీపీ విజయరాధిక చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. నేపధ్య గాయకుడు పెనుమాక వెంకటకృష్ణ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చల్లపల్లి మాజీ ఎంపీపీ బొలెం నాగమణి, యోగ సాధకులు బోలేం రామారావు, సద్గుణ రావు గురూజీ, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముందుగా అతిథులను యోగ శ్రీనివాస్ గురూజీ శాలువాలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. అలాగే 26 నుంచి ధ్యాన యోగ ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, ధ్యాన మండలి నిర్వాహకులు యోగ శ్రీనివాస్ గురూజీ తెలిపారు. పది రోజులపాటు కొనసాగే ఈ శిక్షణా తరగతులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## అంబేద్కర్ను అవమానించిన
# అమీత్ షా వెంటనే రాజీనామా చేయాలి

### అమీత్ షా వ్యాఖ్యలపై వామపక్షాల ఆందోళన

**గుడివాడ, మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానిస్తూ పార్లమెంట్లో ప్రసంగించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణం రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో ఆదివారం వామపక్షాల ఆధ్వర్యంలో ఈ విషయమై ధర్నా చేశారు. అమిత్ షా డౌన్ డౌన్ మతోన్మాదం నశించాలి అంటూ వామపక్షం కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ దేశ రాజ్యాంగాన్ని కించపరుస్తూ పార్లమెంట్లో కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పార్లమెంట్లో తూట్లు పొడిచే విధంగా అమీషా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. రాజ్యాంగం వల్ల అమీషా హోం మంత్రి అయ్యారన్న విషయాన్ని మర్చిపోవడం సరికాదన్నారు. తక్షణం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చింతలూరి సత్యనారాయణ, కొమ్ము సురేష్, సిపిఎం నాయకులు సురేంద్ర, ఆర్ కొండ, కె లక్ష్మణరావు, అరుణ, ఏసు పోగు యేసయ్య, నారాయణ, వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు, గోపాల్, నాంచారయ్య ఎలీషారావు, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా గో బ్యాక్ అంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన



**నందిగామ, జనవరి 19, మేజర్ న్యూస్:** అంబేద్కర్‌ను దుర్భలాషలాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రావడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆద్వర్యంలో ఆదివారం నందిగామ గాంధీ సెంటర్ లో నిరసన తెలిపారు. సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీ ప్రభుత్వానికి మద్దతు పలికిన టిడిపి, జనసేన పార్టీలు ప్రజలకు ఎం సమాధానము చెపుతారని ప్రశ్నించారు. అంబేద్కర్ అవమానించిన అమిత్ షా తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు కరి వెంకటేశ్వరరావు, గోపి నాయిక్, శ్రీనివాసరావు, ఎవి నారాయణ, హస్సన్, జక్కులూరి రవి,ఏసోబు,లాజర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ మీడియా జాతీయ మీడియా సంఘ నాయకులు పఠాన్ మీరా హుస్సేన్, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఎవి నారాయణ లు సంఘీభావం సంఘీభావం తెలిపారు.

## వేములపల్లి సురేష్ దాతృత్వంతో ఒక వ్యక్తికి కంటి చూపు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ దాతృత్వంతో ఒక వ్యక్తికి కంటి చూపు లభించింది. పెనమలూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన కాకాని గౌరీశంకర్ విజయవాడ పీవీపీ సిద్దార్ధ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ల్యాబ్ అసిస్టెంటుగా పని చేస్తున్నాడు. అతను కంటిలోని రేటినాను ప్రభావితం చేసి రాత్రి అంధత్వం బారిన పడి క్రమేపి పరిధి, రంగు కోల్పోయి కేంద్ర దృష్టిని కోల్పోయి అంధత్వం బారిన పడేసే రెటినిటిస్ పిగ్మెంటోసా అనే వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఆర్థిక సహాయం కోసం మండల పరిధిలోని పురిటిగడ్డలో ఉన్న ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతులను సంప్రదించి సహాయం కోరాడు. దీంతో అతనికి సురేష్ – రోజా దంపతులు తమ ఐవీఎం ఫౌండేషన్ ద్వారా రూ.50 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. తద్వారా గౌరీ శంకర్ ఆపరేషన్ విజయవంతంగా చేయించుకుని కోలుకుంటున్నాడు. తనకు సహాయం చేసిన ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతులకు కృతజ్ఞతలు తెలిపాడు.

# గ్రామ స్థాయిలోనూ విపత్తు నిర్వహణ బృందాల ఏర్పాటు



(ఆరవ పేజీ తరువాయి)

సంతోషంగా ఉంది. దేశంలోనే భారీ తీర రేఖను కలిగిన మూడో రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి. తుపాన్ల తాకిడి అధికంగా ఉండే ఆంధ్రప్రదేశ్ కు అనుకోని విపత్తులు సంభవిస్తాయి. ఈ విపత్తుల కారణంగా తీర రేఖ పొడవునా నివసించే మత్స్యకారుల జీవనాలు అతలాకుతలం అవుతున్నాయి. వేగంగా స్పందించి, ఆపదలో ఉన్న వారిని నిమిషాల్లో కాపాడటంలో తర్ఫీదు పొందిన జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దక్షిణ భారత దేశానికి సంబంధించిన ప్రధాన ప్రాంగణం రాష్ట్రంలో ఉండటం వల్ల రాష్ట్రానికి అది పెద్ద భరోసా దక్కినట్లే. దీన్ని అందించిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు. ఇది రాష్ట్రానికి కేంద్రం అందించిన అతి పెద్ద భరోసాగా భావిస్తున్నాం.



**జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సేవలు అమూల్యమైనవి**

గతంలో విశాఖపట్నంలో జరిగిన ఎల్జీ పాలిమార్స్ ఘటనలో, అచ్యుతాపురం సెజ్ లో జరిగిన అమ్మోనియా గ్యాస్ లీకేజీ దుర్ఘటనలో, విజయవాడకి అనుకోని విధంగా వరదలు ముంచెత్తిన సందర్భంలో కాని.. ఏ సమయంలో చూసుకున్నా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ స్పందించిన తీరు అమోఘం.. అమూల్యం. ప్రజల ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డుపెట్టి మరీ విపత్తులో ఈ సంస్థ సభ్యులు స్పందించే తీరు అద్భుతం. ప్రజలందరికీ విపత్తు సమయంలో ఎన్డీఆర్ఎఫ్ ఓ రక్షణ వలయంగా నిలుస్తోంది. 18 ఏళ్ల కాలంలో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ 1,55,700 మంది ప్రాణాలను కాపాడగలిగింది. 8,62,084 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించగలిగింది. విపత్తుల సమయంలో చనిపోతే మన వారి కడసారి చూపు అయినా దక్కుతుందా అని ఆలోచిస్తాం. అలాంటిది విపత్తులో ప్రాణాలు కోల్పోయిన 7,465 మంది మృతులను కడసారి తమ వారికి చూపించగలిగాయి విపత్తు నిర్వహణ దళాలు. కేవలం ప్రజలనే కాదు 19,368 మూగజీవాలను అనుకోని విపత్తుల్లో రక్షించి, గౌరవ ప్రధాన మంత్రి మోదీ చెప్పే వసుధైక కుటుంబం అనే మాటకు తగిన నిర్వచనం అందించగలిగింది. ఈ 18 ఏళ్లలో దాదాపు 12,320 రెస్క్యూ ఆపరేషన్స్ చేయడం వారి సేవలు ఎంత ముఖ్యమో తెలియజేస్తున్నాయి. వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

జపాన్, నెదర్లాండ్స్ దేశాలు విపత్తు నిర్వహణలో తమదైన రీతిలో ముందుకు వెళ్తున్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ కూడా నూతన హంగులతో, సాంకేతికను అందిపుచ్చుకొని ముందుకు వెళ్తోంది. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ చూపుతున్న చొరవ అద్భుతం అని చెప్పాలి.





**వికసిత్ భారత్ లో విపత్తుల నిర్వహణ కీలకం**

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్న సమయంలో వికసిత్ భారత్ లో విపత్తు నిర్వహణ అనేది చాలా కీలకం. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం, దానికి తగినట్లుగా సన్నద్ధం కావడం అనేది నిరంతర ప్రక్రియ. మారుతున్న ప్రపంచ వాతావరణ పరిస్థితులతోపాటు, స్థానికంగా మారుతున్న వాతావరణ అంశాలను బేరీజు వేసుకొని ముందుకు సాగాలి. రాబోయే విపత్తులను ముందుగానే అంచనా వేసుకొని, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. క్లైమెట్ స్మార్ట్ నేషన్ ను సాధించే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న సూచనలను అందిపుచ్చుకోవాలి. ఆంధ్రప్రదేశ్ సైతం ప్రగతి దిశగా ముందుకు దూసుకెళ్తోంది.

**విపత్తులు కేవలం ప్రకృతి సంబంధమైనవి మాత్రమే కాదు**

విపత్తులు కేవలం ప్రకృతి సంబంధమైనవి మాత్రమే కాదు. మానవులు చేసినవి కూడా ఉంటాయి. 2024 ఎన్నికల్లో గత ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రంలో ఏ స్థాయి విపత్తు ఉండేదో ఊహించాలి. అలాంటి విపత్తు నుంచి ఎన్డీఏ ప్రభుత్వం గౌరవ ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో, హోంమంత్రి అమిత్ షా సూచనలతో, చంద్రబాబు నాయకత్వంలో కలసి పని చేశాం. ప్రజలను గత ప్రభుత్వ విపత్తు నుంచి కాపాడగలిగాము. అదే ఈ రోజున ఇక్కడ ఈ ప్రాంగణం ప్రారంభించడానికి దోహదపడింది. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొలువు తీరిన నాటి నుంచి కేంద్రం అందిస్తున్న సహకారం అమోఘం. విశాఖ స్టీల్ ప్లాంట్ కి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు. ఇది రాష్ట్రానికి ఓ అభివృద్ధి సూచిక అని భావిస్తున్నాం. ఇక నుంచి రాష్ట్రానికి మంచి ప్రభుత్వంలో మంచి రోజులు రానున్నాయి" అన్నారు.

## యోగివేమన భావి తరాలకు స్ఫూర్తిదాయకం



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** దార్శనికుడు ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగివేమన జయంతి సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు వారి కార్యాలయంలో యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ..... తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన, సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, ప్రతి ఒక్కరికి అర్థమయ్యే భాషలో పద్యాలను వినిపించి అందరిని మెప్పించిన మహాకవి వేమన అని అన్నారు. వేమన ఒక ప్రజాకవి, సంఘ సంస్కర్త అని, ఆయన పద్యాలను వినని వారు, తెలియని వారుండరు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. అటువంటి మహనీయుని జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించుకోవడం, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్‌తో పాటు, ట్రైనీ ఐ. పి. ఎస్. మనీషా, సి. పి. ఓ అధికారులు, పోలీస్ అధికారులు, సి.పి.ఓ.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ అసిస్టెంట్ కమాండెడ్ దివంగత కే.జయంతి రావు సంస్మరణ





**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పోలీస్ అధికారులుగా సెలెక్ట్ అయిన అనేకమందికి అత్యున్నతమైన శిక్షణ ద్వారా వారిని అత్యున్న స్థాయికి చేర్చడంలో కీలకంగా వ్యవహరించిన కె జయంతి రావు 03.01.2025 తేదీన అర్ధరాత్రి విశాఖపట్నంలో మరణించారు. వారి వద్ద అప్పాలో శిక్షణ తీసుకున్న 1991 బ్యాచ్ కి చెందిన ఎస్సైలు ప్రస్తుత డి. ఎస్. పి లు ఈరోజు జయంతి రావుని స్మరించుకుంటూ బందర్ రోడ్డు లోని నిర్మల హృదయ భవన్‌లో జయంతి రావు సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజ శేఖర బాబు పాల్గొని జయంతి రావుని స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లా డుతూ జయంతి రావు వద్ద తాను కూడా 1998లో శిక్షణ తీసుకున్నా రని, వీరు వృత్తిపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ పలువురు అధికారులకు అత్యున్నత శిక్షణ ఇవ్వడం లో కీలకంగా వ్యవహరించారు అని అన్నారు. విధి నిర్వహణ లో అలుపెరగకుండా నిజాయితీగా ట్రైనీ సిబ్బంది క్రమశిక్షణ, సాహసం, నైపుణ్యం, వృత్తి పట్ల పవిత్రమైన భావన వచ్చే విధంగా తీర్చిదిద్దడం లో ఆయనకు ఆయనే సాటి అని ప్రస్తుతం అయన మనతో లేకపోయినా అయన నేర్పిన అనుభవాలు ఎప్పటికి మనతోనే ఉంటాయాని, జయంతి రావు స్ఫూర్తితో మనం ఎంతో నేర్చుకున్నాం, పోలీస్ శాఖలో అంత నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన శిక్షకుడిగా అందరినీ చాలా గొప్పగా తీర్చిదిద్దిన జయంతి రావుకి మనం అందరం నివాళులు అర్పించడం సముచితం అని అన్నారు. ఈ నేపథ్యంలో నిర్మల్ హృదయ భవన్‌లోని శరణార్ధులకు భోజనం ఏర్పాట్లు చేయడం తోపాటు వారికి పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్‌తో పాటు, డి. ఎస్. పి.లు పి. వి.. మారుతీ రావు, అంబికా ప్రసాద్, ధర్మేంద్ర, రాజీవ్ కుమార్, కిషోర్, రఘురాం మోహన్, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.కోటి విలువైన అక్రమ రవాణా సిగరెట్లు స్వాధీనం చేసుకున్న సెంట్రల్ జీఎస్టీ







**విజయవాడ, మేజర్ న్యూస్ :** గుంటూరు సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్‌లోని విజయవాడ యాంటీ-ఎవేషన్ అధికారులు 25,38,000 సిగరెట్ స్టిక్స్, 46,000 పౌచ్ స్పిట్ టొబాకో (ఖైనీ) స్వాధీనం చేసుకోవడం ద్వారా పెద్ద అక్రమ నిల్వ, అక్రమ వ్యాపారాన్ని అడ్డుకున్నారు. వీటి విలువ ఎం.అర్.పి ప్రకారం మొత్తం కోటి రూపాయాలు వుంటుందని కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. శనివారం జరిగిన ఒక ముఖ్యమైన ఆపరేషన్‌లో, గుంటూరు సీజీఎస్టీ కమిషనరేట్‌లోని విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లో కస్టమ్స్ కమిషనరేట్ (ప్రివెంటివ్) అధికారుల సహాయంతో అంబాపురం పంచాయతీలోని నమోదుకాని ప్రాంగణాలలో అధికారులు సోదాలు నిర్వహిం చారు. సరైన పత్రాలు లేకుండా భారతీయ మూలం సిగరెట్లు, ఖైనీ (స్పిట్ టొబాకో) అక్రమ నిల్వ, అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు తద్వారా పన్ను చెల్లింపును ఎగవేసినట్లు గుర్తించారు. అధికారులు తనిఖీలు అనంతరం, ఆ ప్రాంగణంలో గణనీయమైన మొత్తంలో భారతీయ మూలం సిగరెట్లు నిల్వ ఉన్నట్లు తేలింది. 102 హెచ్.డి.పి.ఇ సంచుల్లో 25.38 లక్షల జి టి పి ఎల్ విమల్, గోల్డ్ విమల్, గోల్డ్ ఫ్లేక్, పారిస్ సిగరెట్ స్టిక్కులు కలిగి ఉన్నట్లు కనుగొన్నారు. వీటి విలువ రూ. 96.82 లక్షలు వుంటుందని కమిషనర్ వెల్లడించారు. అంతే కాకుండా 23 హెచ్ డి పి ఇ సంచుల్లో 46,000 పౌచ్‌ల స్పిట్ టొబాకో (ఖైనీ) వున్నట్లు గుర్తించారు. దీని విలువ 3.68 లక్షలుగా అంచనా వేసారు. దాడి విషయం చుట్టుపక్కల తెలిసినప్పటికీ సిగరెట్లు దాచిన యజమాని కానీ ప్రాంగణ అద్దెదారుడు కానీ అక్కడకు రాలేదు. చట్టబద్ధమైన కొనుగోలును రుజువు చేసే ఇన్‌వాయిస్‌లను అక్కడ ఎవరూ సమర్పించలేకపోయారు. సరైన ఇన్‌వాయిస్, ఇ-వే బిల్లు లేకపోవడం వల్ల ప్రభుత్వానికి వర్తించే పన్నుల ఎగవేత సూచించబడింది. సాయంత్రం వరకు సోదాలు జరిగాయి. ముఖ్యంగా, స్వాధీనం చేసుకున్న సిగరెట్ ప్యాకేజీలలో అవసరమైన గుర్తులు, తయారీ తేదీ,/లేదా గడువు తేదీ లేకపోవడం వల్ల వస్తువుల చట్టబద్ధతపై అనుమానం ఏర్పడింది., పారిస్ బ్రాండ్ సిగరెట్ల ఎం.అర్.పి చెల్లించవలసిన పన్నుల కంటే తక్కువగా ఉంటుంది. ఈ ఫలితాల కారణంగా, గుంటూరు కమిషనరేట్‌లోని యాంటీ-ఎవేషన్ అధికారులు కోటి రూపాయల విలువైన సిగరెట్లు, స్పిట్ టొబాకో (ఖైనీ) సరుకులను స్వాధీనం చేసుకున్నారు, ఈ వస్తువులను చట్టవిరుద్ధంగా రవాణా చేసి, మరింత అక్రమ వ్యాపారం కోసం నిల్వ చేశారనే సహేతుకమైన నమ్మకంతో, ఈ విషయంపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. గుంటూరు సిజీస్టి కమిషనరేట్ జి ఎస్ టి పన్ను చట్టాలను అమలు చేయడానికి, సమ్మతిని నిర్ధారించుకోవడానికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 5.67 కోట్లు, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ. 4.17 కోట్ల విలువైన అక్రమ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

# యోగి వేమన రచనలు నైతిక విలువలకు పునాదులు





**విజయవాడ మేజర్ న్యూస్ :** జ్ఞానవంతమైన సమాజం కోసం ప్రతి వ్యక్తి ఆచరించాల్సిన నైతిక విలువలను వెయ్యేళ్ళ క్రితమే ప్రజా కవి వేమన తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. యోగి వేమన జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి వ్యక్తి ఎలా జీవించాలి అనే అంశాలపై ఎన్నో వచన కవిత్వాలు, పద్యాలు యోగి వేమన రచించారన్నారు. ఆయన పద్యాలలో "విశ్వదాభిరామ వినురవేమ" అని వాక్యాన్ని తెలియని తెలుగువారు లేరన్నారు. యోగి వేమన తర్వాత తరంలో తెలుగు గడ్డపై జన్మించిన ఎంతోమంది కవులకు యోగివేమన మార్గదర్శకులుగా నిలిచారన్నారు. ఒక కవి అంతిమ లక్ష్యం సమ సమాజ స్థాపనే అనే అంశాన్ని 1000 సంవత్సరాల క్రితమే ఆయన ప్రబోధించారన్నారు. నేటి తరం కవులు, రచయితలు కూడా యోగివేమన ఆశించిన జ్ఞానవంతమైన సమాజ స్థాపన లక్ష్యంగా రచనలు చేయాలని సూచించారు. ప్రధానంగా నేటితరం విద్యార్థిని విద్యార్థులు యోగివేమన రచించిన వేల పద్యాలను కంఠస్థం చేయడం ద్వారా తెలుగు భాషపై పట్టు సాధించాలన్నారు. కుల మతాలకు అతీతమైన వేమన భావజాలాన్ని నేటి తరం పౌరులు తెలుసుకోవడం ద్వారా ప్రజా కవి యోగివేమన రచించిన పద్యాలకు సార్థకత చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మి నరసింహం డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన శ్రీనివాసరావు కుటుంబానికి దాతలు సాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం మంగళాపురంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గౌరిపర్తి శ్రీనివాసరావు కుటుంబానికి దాతలు సాయమందించారు. డొక్కు గురవయ్య ఛారిటబుల్ ట్రస్ట్ తరపున కుమారుడు, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు రూ.10వేల నగదు సాయం, నిత్యావసర సరుకులు, దుస్తులను విస్సంశెట్టి మొగిలేశ్వర గుప్తాలు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ కె.హరిరాజేంద్రబాబు, పెడన జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్, లంకే సురేష్వర్మ, గంగిశెట్టి బాబురాజేంద్ర, బొందలపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. ఇమ్మానియేలు ఐక్యకాపరుల సహవాసం చల్లపల్లి వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, వంటసామాన్లు, దుప్పట్లు, కూరగాయలు అందచేశారు. బిషప్ మరియకుమార్, రెవరెండ్ పి. సాల్మన్రాజు, తాతా సత్యమూర్తి, పి.ఏసుదాసు, కె. యేసుముత్యాలు, గోల్కొండ దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీకి బయలుదేరిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**గన్నవరం, జనవరి 19, మేజర్ న్యూస్ :** కొండపావులూరు ఎన్డీఆర్ఎఫ్ సభా ప్రాంగణం నుండి రోడ్డు మార్గాన గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమయ్యారు. గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కు వీడ్కోలు పలికిన వారిలో సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు కే.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, కే రామ్మోహన్ నాయుడు బండి సంజయ్ కుమార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, లావు శ్రీకృష్ణదేవరాయలు, కనక మేడల రవీంద్ర కుమార్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్,వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి అశోక్ కుమార్, ఎస్పీ ఆర్. గంగాధర్ రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కే. పట్టాభిరామ్ ఉన్నారు.

## అమిత్ షాకు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే కాగిత



**పెడన మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగించుకుని తిరిగి ఢిల్లీకి బయలుదేరిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అమిత్ షాకు దుశాల్వా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు తదితరులు ఉన్నారు.

## అమిత్ షాకు స్వాగతం పలికిన తంగిరాల సౌమ్య



**నందిగామ, జనవరి 19, మేజర్ న్యూస్:** గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పలువురు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999